TEL : T/TG/2024/0814

# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు  తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY


విలేఖరులు కావలెను...

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..
మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9533397954

సంపుటి : 01 సంచిక : 255 | బుధవారం , మే 21 ,2025 | పబ్లిషర్ హైదరాబాద్ | పేజీలు 5 | వెల-5


## యూ ట్యూబర్ జ్యోతి మల్హోత్రా పై ప్రశ్నలు



**లోతుగా దర్యాప్తు చేస్తున్న అధికారులు పాక్ ఇంటిలిజెన్స్‌తో ఉన్న సంబంధాలపై ఆరా**

:హర్యానాకు చెందిన యూట్యూబర్ జ్యోతి మల్హోత్రాపై దేశద్రోహం ఆరోపణలతో విచారణను భారత ఇంటెలిజెన్స్ ముమ్మరం చేసింది. ఈ కేసులో పాకిస్తాన్ ఇంటెలిజెన్స్ ఆపరేటివ్స్, ఢిల్లీలోని పాక్ హైకమిషన్ అధికారుల పాత్రను లోతుగా పరిశీలిస్తుంది. ఈ కేసును ఫెడరల్ యాంటీ టెర్రర్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీకి అప్పగించాలని ఆలోచనలో కేంద్ర హోం శాఖ ఉంది. ఈ ఏజెన్సీ దేశ భద్రతకు సంబంధించిన సున్నితమైన కేసులను మరింత లోతుగా దర్యాప్తు చేస్తుంది. కాగా, పాకిస్తాన్ ఇంటెలిజెన్స్ ఆపరేటివ్స్‌తో జ్యోతి మల్హోత్రాకు ఉన్న సంబంధాలు, ఆమె అంతర్జాతీయ పర్యటనలు, సమాచార బదిలీపై మరిన్ని వివరాలను సేకరించడానికి ఈ ఏజెన్సీ ఎం-క్వై-÷-వరీ చేయనుంది. అయితే, జ్యోతి మల్హోత్రా వెనుక భారీ కుట్ర దాగి ఉందని భారత ఇంటెలిజెన్స్ వర్గాలు అనుమానిస్తున్నాయి. యూట్యూబర్ జ్యోతితో సహా మొత్తం 14 మంది పాక్ గూఢచారులను ఉత్తరప్రదేశ్, పంజాబ్, హర్యానా రాష్ట్రాల్లో అరెస్టు చేశారు. ఈ వ్యక్తులు పాకిస్తాన్ ఐఎస్ఐకి ఏజెంట్లు-గా, ఇన్ఫార్మర్లుగా పని చేసినట్లు విచారణలో తేలింది. గత రెండు వారాలుగా నార్త్ ఇండియాలోని వివిధ ప్రాంతాల్లో ఈ అరెస్టులు కొనసాగాయి. దర్యాప్తు సంస్థలు జ్యోతి మల్హోత్రాతో సంబంధం ఉన్న దేశంలోని ఇతర వ్యక్తులను కూడా విచారణ చేస్తున్నారు. ఈ కుట్రలో పాకిస్తాన్ హైకమిషన్ అధికారుల పాత్రపై కూడా ఆరా తీస్తున్నారు. ఈ క్రమంలో యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా పై అధికారులు ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. ఎన్ఐఏ, ఇంటెలిజెన్స్ బ్యూరో అధికారులు వివిధ కోణాల్లో ఆమె నుంచి సమాధానాలు రాబట్టే ప్రయత్నం చేస్తున్నారు. పాకిస్థాన్, చైనా, బంగ్లాదేశ్, దుబాయ్‌ల్లో ఆమె చేసిన పర్యటనలపై వారు ప్రధానంగా దృష్టిసారించారు. నిందితురాలిని విచారించేందుకు ఎన్ఐఏ బృందం ఇక్కడికి వచ్చిందని హిస్సార్ ఎస్పీ శశాంక్‌కుమార్ సావన్ మీడియాకు వెల్లడించారు. ఇప్పటివరకు సేకరించిన సమాచారం ప్రకారం 2018లో ఆమెకు పాస్‌పోర్టు వచ్చింది. 2028 వరకు దానికి గడువు ఉంది. పాస్‌పోర్టు వచ్చినప్పటినుంచి ఆమె పాకిస్థాన్, చైనా, దుబాయ్, థాయ్‌లాండ్, బంగ్లాదేశ్, భూటాన్, నేపాల్, ఇండోనేసియాల్లో ప్రయాణించింది. ఆ పర్యటనల గురించి సమాచారం సేకరిస్తున్నాం అని ఓ అధికారి వివరాలు వెల్లడించారు. ఈ కేసును ఫెడరల్ యాంటీ టెర్రర్ ఇన్వెస్టిగేటింగ్ ఏజెన్సీకి అప్పగించే అంశాన్ని హోంశాఖ పరిగణనలోకి తీసుకోవచ్చు. పాక్ హైకమిషన్ అధికారులు, పాక్ ఇంటిలిజెన్స్ విభాగానికి చెందిన వ్యక్తులు.. ప్రచారం కోసం, సమాచారాన్ని సేకరించడానికి ఇన్‌ఫ్లుయెన్సర్లు, యూట్యూబర్లను ఉపయోగించు కుంటున్న కుట్ర కోణాన్ని దర్యాప్తు చేసేందుకు

## జూన్ 2 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా భూముల



- భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం కొత్తగా భూ భారతి చట్టం తీసుకొచ్చినట్లు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.
- జూన్ 2న రాష్ట్ర వ్యాప్తంగా భూముల సర్వేలు ప్రారంభమవుతాయి.
- ఆగస్టు 15 నాటికి రాష్ట్రంలో రెవెన్యూ సమస్యలన్నీ పరిష్కారం చేస్తామని మంత్రి తెలిపారు.
- ఈ కార్యక్రమం కోసం 6 వేల మంది సర్వేయర్లను కొత్తగా నియమిస్తున్నారు.

మిగతా 2లో

## పెంచిన హైదరాబాద్ మెట్రో రైలు ఛార్జీల సవరణ



2లో

## గుల్జార్‌హౌస్ సమీపంలో అగ్నిప్రమాదం.. ముగిసిన క్లూస్ టీమ్ విచారణ

చార్మినార్ గుల్జార్‌హౌస్ సమీపంలో ఓ భవనంలో జరిగిన అగ్ని ప్రమాద ఘటనపై క్లూస్ టీమ్ అధికారుల విచారణ పూర్తయింది.



2లో

## ధర్మారంలో కాంగ్రెస్, భారాస పోటాపోటీ ప్రదర్శనలు.. ఉద్రిక్తత

పెద్దపల్లి జిల్లా ధర్మారంలో కాంగ్రెస్, భారాస పోటాపోటీ ప్రదర్శనలతో ఉద్రిక్తత చోటుచేసుకుంది.



2లో

## కాళేశ్వరం కమిషన్ దూకుడు



- విచారణలో మరింత వేగం
- కెసిఆర్ తదితరులకు నోటీసులు
- జూన్ 5న విచారణకు రావాలిన ఆదేశం
- 6న హరీష్ రావు, 9న ఈటెలల హాజరుకు

2లో

## డార్క్ వెబ్‌లో ఆ విద్యార్థి కార్యకర్తకు అకౌంట్లు..

**మహారాష్ట్ర యాంటీ టెర్రరిజం స్క్వాడ్**



- ఆపరేషన్ సిందూర్‌కు, కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజలను రెచ్చగొడుతూ పోస్టులు పెట్టిన కేరళ విద్యార్థికి ఉగ్రవాదులతో సంబంధాలు ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు.

2లో

# సంపాదకీయం

## భూతాలు సృష్టికర్తలనూ ధిక్కరిస్తాయి

'ప్రజల జ్ఞాపకశక్తి చాలా స్వల్పం' అనే మాట మనం తరచూ వింటూంటాం. దీన్నొక బలహీనతగా రాజకీయ నాయకులు భావిస్తారు. ప్రజలు దీన్ని అధిగమించలేరనీ, అందుకే పాత వాగ్దానాలను విస్మరిస్తున్నా, గతంలో చేసిన ఘోర తప్పులను చేయలేదన్నట్లుగా ప్రవర్తిస్తున్నా నెగ్గుకు రాగలుగుతున్నామనీ నమ్ముతారు. నిత్యజీవన సమరంలో ఏదోరకంగా బండి నెట్టుకు రావటానికే శక్తులన్నీ కూడదీసుకుంటున్న సగటు మనిషి విస్తృత సమాజంలో జరిగే పరిణామాలను ఒక లెక్క ప్రకారం గుర్తుపెట్టుకోలేడు. వాటి ఆధారంగా మంచిచెడులపై అన్ని సందర్భాల్లోనూ స్పందించలేడు. బహుళపార్టీ ప్రజాస్వామ్యంలో సైతం కపటత్వానికీ, మోసానికీ, వాగ్దాన భంగతకూ ఈ బలహీనతే ప్రధానకారణం. సాధ్యమైనంతవరకూ సాధారణ ప్రజలను వర్తమానంలోనే ఉంచి చరిత్ర స్పృహలేకుండా చేయటంలోనే దారుణాలన్నీ విస్మరణకు గురవుతాయి. వాటికి కారణమైన రాజకీయ పార్టీలూ, వ్యక్తులూ పాపంలో తమకు వాటాలేదన్నట్లుగా వ్యవహరిస్తూ పెద్దరికాన్ని ప్రదర్శిస్తారు. పహల్గాం దారుణం తర్వాత భారత్%-%పాక్ మధ్య సాగిన సైనిక దాడులు, ప్రతిదాడులను ప్రస్తావిస్తూ అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ చేసిన వ్యాఖ్యలు ఈ కోవలోకే వస్తాయి. భారత్%-%పాక్ మధ్య నెలకొన్న వైషమ్యాల్లో అమెరికా పాత్ర లేనేలేదనీ వాటితో తమకున్న సంబంధం ఏమిటనీ ప్రశ్నించారు. మే 9న ఈ ప్రకటన చేసి 10వ తేదీకల్లా మాటమార్చి భారత్%-%పాక్ మధ్య కాల్పుల విరమణకు తమ మధ్యవర్తిత్వమే కారణమని చెప్పుకున్నారు.

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అయితే భారత్%-%పాక్‌ల మధ్య సైనిక సంఘర్షణలను ఆపివేసి అణుయుద్ధ ప్రమాదం నుంచి ప్రపంచాన్నే రక్షించానని ఆర్భాటంగా ప్రకటించుకున్నారు. మొత్తం వ్యవహారంలో అమెరికా పాత్ర ఎంతో ఇప్పుడే చెప్పలేం. కాలం గడిస్తేనే నిజాలు వెలుగులోకి వస్తాయి. యుద్ధ సమయాల్లో ప్రభుత్వాలు అసలు విషయాలన్నిటినీ చెప్పవు. పాక్షిక సత్యాలనే చెబుతాయి. విజయగాథలనే ఎక్కువగా వినిపిస్తాయి. వైఫల్యాలను విస్మరిస్తాయి. తీసుకున్న నిర్ణయాలను సమర్థించుకుంటూ ప్రచారాన్ని హోరెత్తిస్తాయి. నిష్పాక్షికంగా చరిత్రను పరిశీలిస్తే భారత్%-%పాక్ మధ్య సంఘర్షణలకు దోహదం చేస్తున్న ప్రతివిషయంలోనూ అమెరికా పాత్ర గణనీయంగానే కనపడుతుంది. ఇస్లామిక్ తీవ్రవాదాన్నే తీసుకుంటే అమెరికా నిర్వహించిన పాత్రను తక్కువచేసి చూడలేం. 1980లకు ముందు కూడా భారత ఉపఖండంలో మతతత్వాలు ఉన్నాయి. హిందూ%-%ముస్లింల మధ్య సంఘర్షణలకు లక్షలమంది బలైపోయారు. ముస్లింలను ప్రత్యేక జాతిగా పేర్కొంటూ వారి కోసం పాకిస్థాన్ ఏర్పడాలనే వాదమూ, హిందువుల ఆధిపత్యమే చెల్లుబాటు కావాలనే సిద్ధాంతమూ అనేక రూపాల్లో వ్యక్తమై విపరీత సంఘర్షణ వాతావరణాన్ని సృష్టించింది. దీన్ని అతికష్టం మీద అధిగమించి భారత్‌లో లౌకిక రాజ్యాంగాన్ని, ఆధునిక ప్రజాస్వామ్యాన్ని ఏర్పరచగలిగారు. మతప్రాతిపదికగా పాకిస్థాన్ దేశంగా ఏర్పడినా లౌకిక రాజ్యాంగాన్ని, ఆధునిక ప్రజాస్వామ్యాన్ని ఏర్పరుచుకోలేక తొలి నుంచీ సంక్షోభాల్లో, నియంతృత్వాల్లో కూరుకుపోయింది. కశ్మీర్ సమస్యపై 1980ల వరకూ భారత్%-%పాక్‌ల మధ్య మూడు యుద్ధాలు జరిగినా ఇస్లామిక్ తీవ్రవాదం వ్యవస్థీకృతంగా మారి, విపరీత సిద్ధాంత ప్రచారంతో, టెర్రరిస్టు చర్యలతో పెనుసమస్యగా పరిణమించలేదు. 1979లో ఆఫ్ఘానిస్థాన్‌లో రష్యను సేనల ప్రవేశంతో పరిస్థితి పూర్తిగా మారిపోయింది. అమెరికా%-%రష్యాల మధ్య 1945 నుంచి కొనసాగుతున్న ప్రచ్ఛన్నయుద్ధం (కోల్డ్‌వార్) అప్పటి నుంచి కీలకమలుపు తిరిగింది. రష్యను సేనలను ఆఫ్ఘాన్ నుంచి పారదోలటానికి అమెరికా అనుసరించిన వ్యూహం, చేపట్టిన చర్యలు ప్రపంచచరిత్రనే రక్తసిక్తం చేశాయి.

ఆల్‌ఖయదా, ముజాహిద్దీన్, తాలిబాన్ లాంటివే కాదు ఇంకా వేర్వేరు పేర్లతో వ్యవహరిస్తూ అనేక దేశాలను కుదిపివేస్తున్న టెర్రరిస్టు ముఠాలన్నీ అమెరికా ఆఫ్ఘాన్ వ్యూహం నుంచే ప్రాణం పోసుకున్నాయి. ఆ వ్యూహం అమలుకు కార్యక్షేత్రంగా పాకిస్థాన్ మారిపోయింది. అక్కడి సైనిక నియంతృత్వాన్ని ఆ వ్యూహమే బలోపేతం చేసింది. పాకిస్థాన్ సమాజాన్ని సైనిక ఉక్కుచట్రంలో బంధించింది. మతం ఆధారంగా తీవ్రవాదాన్ని సృష్టించటం సాపేక్షికంగా తేలిక. కానీ అది బలపడిన తర్వాత దాన్ని నియంత్రించటం చాలా కష్టం. అగ్రరాజ్యాలు అత్యాధునిక ఆయుధాలను తయారు చేయొచ్చు. మానవరహిత ఆయుధాలతో మారణహోమాలను సృష్టించొచ్చు. కానీ హృదయాల్లో పాతుకుపోయిన భావాలను పెకలించటం కష్టమైన పని. మతతత్వ భూతాలకు ప్రాణంపోసిన తర్వాత అవి స్వతంత్రజీవుల్లా వ్యవహరిస్తాయి. సొంత లక్ష్యాలను ఏర్పరచుకుంటాయి. అలా వ్యవహరించబట్టే ఆల్‌ఖయదా చేతుల్లో అమెరికా కనీవినీ ఎరగని దారుణాన్ని, భయోత్పాతాన్ని చవిచూసింది. పాకిస్థాన్‌కూ ఈ గతి తప్పటంలేదు. అమెరికా కోసం ఆఫ్ఘానిస్థాన్‌లో, కశ్మీర్ కోసం భారత్‌లో తీవ్రవాదులను తయారుచేసి పులిమీద స్వారీ చేస్తోంది. చివరికి ఆఫ్ఘానిస్థాన్ నుంచే తీవ్ర అస్తిత్వ ముప్పును ఎదుర్కొంటోంది. బలూచీస్థాన్‌పై పట్టును కోల్పోతోంది. తాను సృషించిన తాలిబన్లలోని ఒక శాఖే పాక్‌ను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. ప్రముఖ అమెరికా చరిత్రకారుడు స్టాన్లీ వోల్‌పర్ట్ 2010లో పేర్కొన్న ప్రకారం ముస్లిం టెర్రరిస్టులు అధికంగా ఉన్న దేశం పాకిస్థానే. డబ్బులు, ఆయుధాలు ఇచ్చినంత మాత్రాన తీవ్రవాద సిద్ధాంతానికి ప్రాచుర్యం లభించదు. దాన్ని మించి చేయగలగాలి. అమెరికా అదీ చేసింది. ఇస్లాం గొప్పమతమనీ, అది తీవ్ర ప్రమాదంలో పడిందనీ, దేవుడిని నిరాకరించే కమ్యూనిస్టుల చేతుల్లోకి అఫ్గానిస్థాన్ వెళ్లిపోయిందనీ, ప్రతి ముస్లిమూ పవిత్రయుద్ధాన్ని (జిహాద్) చేయాల్సిన పరిస్థితి వచ్చిందనీ పెద్దఎత్తున ప్రచారం చేసింది.

ఆఫ్ఘాన్‌లో పవిత్రయుద్ధానికి తరలిరావాల్సిందిగా రకరకాల రూపాల్లో ముస్లింలకు పిలుపునిచ్చింది. అరబ్బు, మధ్య ఆసియా, ఉత్తర ఆఫ్రికాల నుంచే గాక యూరపు నుంచి కూడా ముస్లింలు తరలివచ్చారు. అయితే ఆఫ్ఘానిస్థాన్ నుంచి పొట్టచేతబట్టుకుని పాక్‌కు తరలివచ్చిన 40 లక్షల మందితో పోల్చితే వీళ్ల బలగం చాలా తక్కువ. తరలి వచ్చిన వారిలో అనువైన లక్షలాది వ్యక్తులకు ఆయుధాలు, డబ్బుని సమకూర్చి రష్యాసేనలపై మెరుపుదాడులకు శిక్షణ ఇచ్చారు. ఐఎస్ఐ, సీఐఏ నేతృత్వంలో శిక్షణశిబిరాలు ఏర్పాటయ్యాయి. కొత్త మదరస్సాలు, మతప్రచార సంస్థలూ పుట్టుకొచ్చాయి. వీటిల్లోనే ఇస్లామిక్ తీవ్రవాదాన్ని నూరిపోశారు. ఆఫ్ఘాన్ యుద్ధం కోసం పాకిస్థాన్‌కు అమెరికా 1980ల్లో 10 బిలియన్ డాలర్లను ఇచ్చింది. అప్పటికి కొన్ని నెలల ముందు పాక్ మాజీ ప్రధాని జుల్ఫికర్ అలీ భుట్టోను ఉరితీసిన మిలటరీ నియంత జియా ఉల్ హక్‌పై వ్యతిరేకత కూడా మొదలైంది. ఆఫ్ఘాన్‌లో పవిత్రయుద్ధం జియా గతిని మార్చివేసింది. 11 ఏళ్ల జియా నియంతృత్వ పాలనలో ఇస్లాం తీవ్రవాదం ఎప్పుడూలేని రీతిలో బలపడింది. అమెరికా తన మీద ఆధారపడటాన్ని అలుసుగా తీసుకుని పంజాబ్‌లో ఖలిస్థానీ తీవ్రవాదాన్ని కూడా జియా ఎగదోశాడు. అమెరికా సమకూర్చిన అత్యాధునిక ఆయుధాలతో అన్నివైపులా దాడులకు గురైన రష్యాసైన్యం 1989 చివరినాటికి ఆఫ్ఘాన్ నుంచి వైదొలగింది. రష్యన్ల బెడద తొలగిన తర్వాత తీవ్రవాదులు కశ్మీర్‌లోకి అడుగుపెట్టటం ప్రారంభించారు. అప్పటికే కశ్మీరీ ప్రజల్లో అసంతృప్తి గూడుకట్టుకుని ఉంది. ఎన్నికలు సక్రమంగా జరగలేదు. రాష్ట్ర ప్రభుత్వాలు సొంత నిర్ణయాలు తీసుకునే పరిస్థితి పోయింది. ఆర్టికల్ 370 కల్పించిన ప్రత్యేకతలన్నీ అప్పటికే చాలా భాగం తొలగిపోయాయి.

భూముల కొనుగోలు, ఉద్యోగాల్లో స్థానికత మినహా మిగతా ప్రత్యేకతలంటూ ఏమీలేవు. ఆర్థికాభివృద్ధి అంతంతమాత్రంగానే జరిగింది. 1947, 1965, 1971లో భారత్%-%పాక్ మధ్య జరిగిన యుద్ధాలు, అంతర్గత అసంతృప్తుల వల్లా 1975 నాటికే సైన్యం ఇతర బలగాలు కలిపి 5 లక్షలకు పైగా భద్రతాదళాలు కశ్మీర్‌లో తిష్ఠవేశాయని వోల్‌పర్ట్ పేర్కొన్నారు. అధికార లెక్కల ప్రకారమే 1990%-%95 వరకూ 13000 మంది భద్రతాదళాల చేతుల్లో హతమయ్యారనీ, అనధికార లెక్కల ప్రకారం ఆ సంఖ్య 50,000 దాకా ఉండొచ్చని కూడా వోల్‌పర్ట్ పేర్కొన్నారు. 2001 సెప్టెంబర్ 11 ఘటనల తర్వాత 'వార్ ఆన్ టెర్రర్' పేరుతో ఆఫ్ఘాన్‌పై అమెరికా మొదలుపెట్టిన యుద్ధంతో పాకిస్థాన్‌కు మరోసారి 10 బిలియన్ల డాలర్లు వచ్చిపడ్డాయి. ఆల్‌ఖయదా తీవ్రవాదులకు ఆశ్రయమిచ్చిన తాలిబన్లు ఆఫ్ఘాన్‌లో

# కాళేశ్వరం కమిషన్ దూకుడు

మొదటిపేజీ తరువాయి

కాళేశ్వరం కమిషన్ దూకుడు పెంచింది. ఇంతకాలం అధికారులను విచారించిన కమిషన్ ...ఇప్పుడు ఇందులో కీలకంగా ఉన్ననేతలను విచారణకు పిలుస్తోంది. ఈ క్రమంలో భారాస అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌కు జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నోటీసులు ఇచ్చింది. ఆయనతో పాటు- మాజీ మంత్రి హరీశ్‌రావు, భాజపా ఎంపీ ఈటల రాజేందర్‌కూ జారీ చేసింది. 15 రోజుల్లో కమిషన్ ఎదుట హాజరుకావాలని పేర్కొంది. కాళేశ్వరం ఎత్తిపోతలలో భాగంగా నిర్మించిన బ్యారేజీలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ విచారణ జరుపుతున్న విషయం తెలిసిందే. కేసీఆర్ సీఎంగా ఉన్న సమయంలో హరీశ్‌రావు నీటిపారుదల శాఖ మంత్రి, ఈటల రాజేందర్ ఆర్థిక మంత్రిగా పనిచేశారు. ఈ నేపథ్యంలో వారిద్దరికీ కమిషన్ నోటీసులు జారీ చేసింది. కేసీఆర్ జూన్ 5న, హరీశ్‌రావు జూన్ 6న, ఈటల రాజేందర్ జూన్ 9న విచారణకు హాజరుకావాలని పేర్కొంది. మేడిగడ్డ బ్యారేజీ కుంగిన నేపథ్యంలో దీంతోపాటు- అన్నారం, సుందిళ్ల బ్యారేజీలపై విచారణ జరిపేందుకు న్యాయ విచారణ కమిషన్‌ను రాష్ట్ర ప్రభుత్వం నియమించిన సంగతి తెలిసిందే. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో 2024 మార్చిలో ఏర్పా-టైన ఈ కమిషన్.. నిర్మాణం, నిర్వహణ, డిజైన్, క్వాలిటీ-కంట్రోల్, పే అండ్ ఎకౌంట్స్, నీటిపారుదల, ఆర్థిక శాఖల ఉన్నతాధికారులు, నిర్మాణసంస్థల ప్రతినిధులు.. ఇలా అందరినీ విచారించింది. ఎప్పటికప్పుడు అవసరానికి తగ్గట్లుగా ప్రభుత్వం 7 సార్లు కమిషన్ గడువును పొడిగించింది. గత నెలాఖరులో ఒక నెల మాత్రమే గడువు పొడిగించింది. దీనిప్రకారం ఈ నెలాఖరుకు కమిషన్ గడువు పూర్తికావాలి. ఈ నెల 21న లేదా 22న జస్టిస్ పీసీ ఘోష్ తుది నివేదికను ప్రభుత్వానికి అందజేస్తారనే ప్రచారం జరిగింది. అయితే విచారణలో.. సీనియర్ ఇంజినీర్లు, అధికారుల్లో ఎక్కువమంది గత ముఖ్యమంత్రి సమక్షంలో నిర్ణయాలు జరిగాయని, ఆయన ఆదేశాల మేరకే పలు నిర్ణయాలను అమలుచేశామని చెప్పిన నేపథ్యంలో.. వీటిపై కేసీఆర్, హరీశ్‌రావు, ఈటల రాజేందర్‌ల అభిప్రాయాలను కూడా తెలుసుకోవాలనే నిర్ణయంతో కమిషన్ ఉన్నట్లు సమాచారం. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కాళేశ్వరం నిర్మాణం వ్యవహారం లో నిజాన్ని నిగ్గు తేల్చాల్సిందిగా జస్టిస్ పీసీ ఘోష్ అధ్యక్షతన కమిషన్‌ను ఏర్పాటు- చేసింది. దాదాపు ఏడాదిన్నరగా కమిషన్ విచారణ కొనసాగుతోంది. కమిషన్ విచారణ గడువు ఈ నెలాఖరితో ముగియనుంది. అయితే కమిషన్ గడువును ప్రభుత్వం మరో రెండు నెలలపాటు అంటే జూలై 31 వరకు పొడిగిచింది. కమిషన్ విచారణలో భాగంగా బ్యారేజీ నిర్మాణంలో పనిచేసిన ఏఈలు, డీఈలు, ఎస్‌ఈలతో పాటు- రాష్ట్ర స్థాయి అధికారులందరినీ కమిషన్ విచారించింది. వారి నుంచి అఫిడవిట్లరూపంలో వాంగ్మూలాన్ని స్వీకరించి.. వాటిని క్రాస్ ఎగ్జామిన్ చేయడంతో పాటు- బహిరంగంగా విచారించింది. ప్రాజెక్టులను నిర్మించిన కంపెనీల ప్రతినిధులను కూడా విచారించింది. అలాగే ప్రాజెక్ట్ డిజైన్లు చేసిన కంపెనీల ప్రతినిధులను కూడా కమిషన్ విచారణ చేసింది. ఈ ఏడాది పాటు- సుదీర్ఘంగా జరిపిన ఈ విచారణలో దాదాపు అందరూ కూడా కేసీఆర్ పేరే చెప్పినట్లు తెలుస్తోంది. బ్యారేజీకి సంబంధించిన స్థలాల ఎంపికను ఎవరు చేశారని ప్రశ్నించగా.. ప్రధానంగా అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ పేరునే ప్రస్తావించినట్లు- సమాచారం. స్థలాల ఎంపిక, బ్యారేజీలకు సంబంధించి కీలక నిర్ణయాలు, చెల్లింపుల నిర్ణయాల్లో కూడా ఆనాటి సీఎం కేసీఆర్, అప్పటి ఆర్థిక మంత్రి ఈటెల రాజేందర్ ప్రమేయంతో జరిగినట్లు- ప్రాథమిక నిర్ధారణకు జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ వచ్చినట్లు- తెలుస్తోంది. అలాగే కాళేశ్వరం కమిషన్ విచారణ దాదాపు తుది దశకు చేరుకుంది. ఇప్పటి వరకు వచ్చిన వివరాలతో ఓ నివేదికను కూడా సిద్ధం చేసింది. ఈ ప్రాజెక్టులో కీలక పాత్ర పోషించిన కేసీఆర్‌ను క్రాస్ ఎగ్జామినేషన్ చేయకుండా నివేదిక ఇస్తే బీఆర్ఎస్ తప్పుడు సంకేతాలను ప్రజల్లోకి తీసుకెళ్లే అవకాశం ఉందని భావించిన కమిషన్.. కేసీఆర్‌ను స్వయంగా విచారించాలని నిర్ణయించింది. అందులో భాగంగానే కేసీఆర్ సహా హరీష్, ఈటలకు నోటీసులు పంపించింది. అయితే కమిషన్ విచారణకు కేసీఆర్ హాజరవుతారా లేక న్యాయపరంగా ఎదుర్కుంటారా అనేది చర్చనీయాంశంగా మారింది.

## జూన్ 2 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా భూముల సర్వే

మొదటిపేజీ తరువాయి

భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి కొత్తగా భూ భారతి చట్టం తీసుకొచ్చామని రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. జూన్ రెండవ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా భూముల సర్వేలు ప్రారంభం అవుతాయని, ఆగస్టు 15 నాటికి రాష్ట్రంలో రెవిన్యూ సమస్యలన్నీ పరిష్కారం చేస్తామని తెలిపారు. అందుకోసం 6 వేల మంది సర్వేయార్లను కొత్తగా నియమిస్తున్నట్లు చెప్పారు.

పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం ముప్పిరితోటలో భూ భారతి రెవిన్యూ అవగాహన సదస్సులో ఆయన ప్రసంగించారు. ప్రతి సర్వే నెంబర్ ను తెలిపేలా భూములకు భూదార్ కార్డులు ఇస్తామని ఈ సందర్భంగా చెప్పారు. భూ సమస్యల పరిష్కారం కోసం అధికారులు గ్రామాల్లోకి వచ్చి సమస్యలు పరిష్కరిస్తారని తెలిపారు. భూ సమస్యల పరిష్కారంలో పేద వారిని ఇబ్బంది పెట్టకుండా రెవిన్యూ అధికారులు పని చేయాలని సూచించారు.

రాబోయే రోజుల్లో ప్రతి నిరుపేదకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు ఇస్తుందని భరోసా ఇచ్చారు. ప్రతి నియోజకవర్గానికి సంవత్సరానికి 3 వేల 5 వందల ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి తెలిపారు.

తెలంగాణ ప్రజా ప్రభుత్వం తీసుకొచ్చిన భూభారతి చట్టం దేశానికే ఆదర్శమని ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. భూ భారతి రెవిన్యూ అవగాహన సదస్సులో పాల్గొన్న ఆయన.. గత ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రజలను అనేక రకాలుగా ఇబ్బందులకు గురి చేసిందని అన్నారు.


ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తరువాత అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. ఆర్థిక వ్యవస్థ బాగాలేకున్న సంక్షేమ పథకాలను ఎక్కడా ఆపడం లేదన్నారు. పేదవారిని ఇబ్బంది పెట్టకుండా రెవిన్యూ అధికారులు పని చేయాలని ఆదేశించారు.

ఎన్నికల హామీలో భాగంగా ధరణి స్థానంలో భూభారతీ రెవిన్యూ చట్టం తీసుకొచ్చామని.. రాష్ట్రం నిధుల లేమితో సతమత మవుతున్న ఆర్థిక వ్యవస్థను దారిలో పెడుతున్నామని తెలిపారు. ఆపరేషన్ సిందూర్ కార్యక్రమంలో రాహుల్ గాంధీ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ మోడీ ప్రభుత్వానికి మద్దతు ఇచ్చిందని గుర్తు చేశారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు విజయ రమణారావు, రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తదితరులు పాల్గొన్నారు.

## డార్క్ వెబ్‌లో ఆ విద్యార్థి కార్యకర్తకు అకౌంట్లు..

మొదటిపేజీ తరువాయి



భారత ప్రభుత్వం పాక్‌లోని ఉగ్రవాదులపై చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌ను, కేంద్ర ప్రభుత్వాన్ని వ్యతిరేకిస్తూ.. సోషల్ మీడియాలో పోస్టులు చేసిన కేరళకు చెందిన విద్యార్థి కార్యకర్త రెజాజ్ ఎం షీబా సిద్ధిఖ్‌ను మహారాష్ట్ర యాంటీ టెర్రరిజం స్క్వాడ్ ఇటీవల అదుపులోకి తీసుకుంది. దర్యాప్తులో భాగంగా అతడికి ఉగ్రవాదులతో సంబంధాలు ఉన్నాయని.. నిషిద్ధ డార్క్‌వెబ్‌సైట్లలో పలు అకౌంట్లు ఉన్నాయని గుర్తించినట్లు అధికారులు పేర్కొన్నారు. అతడు డార్క్‌వెబ్‌లో చురుగ్గా ఉన్నాడని.. అందులో దేశవ్యతిరేక పోస్టులను అనుసరిస్తూ.. వాటికి మద్దతు పలుకుతున్నట్లు గుర్తించామని అన్నారు. రెజాజ్‌కు పాకిస్థాన్‌కు చెందిన పలు ఉగ్ర సంస్థలలో సభ్యత్వం కూడా ఉన్నట్లు తెలిపారు. మరిన్ని విషయాలు తెలుసుకోవడానికి అతడి వద్ద ఉన్న డిజిటల్ పరికరాలను సైబర్-ఫోరెన్సిక్ ప్రయోగశాలకు పంపినట్లు తెలిపారు. సోషల్ మీడియాలో అతడు చేసిన పోస్టులలో నాగ్‌పుర్‌లోని ఒక రైఫిల్ దుకాణాన్ని సందర్శించి.. తుపాకీ పట్టుకొని తీసుకున్న ఫొటోలు ఉండడంతో అతడిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నామని పేర్కొన్నారు. అతడికి ఇంకా ఎవరెవరితో సంబంధాలు ఉన్నాయనే విషయాలు తెలుసుకోవడానికి సోషల్ మీడియా అకౌంట్లను తనిఖీ చేస్తున్నామని అన్నారు.

డార్క్‌వెబ్ అంటే?

డార్క్ వెబ్‌లో కంటెంట్ మొత్తం ఎన్‌క్రిప్ట్ చేస్తారు. దాన్ని వాడాలంటే ప్రత్యేక బ్రౌజర్లు వినియోగించాలి. ద ఆనియన్ రింగ్ (టార్), ఫ్రీ నెట్, ఇన్‌విజబుల్ ఇంటర్నెట్ ప్రాజెక్ట్, ద అమ్నీజక్ ఇన్‌కాగ్నిటో లైవ్ సిస్టమ్ (టైల్స్), వోనిక్స్ అందుకు ఉదాహరణలు. డార్క్ వెబ్‌ను తొలినాళ్లలో గోప్యత కోసం రూపొందించినా.. తర్వాత అక్రమార్కులు దాన్ని తమకు అడ్డాగా మలుచుకుంటున్నారు. మారణాయుధాలు, క్రెడిట్ కార్డుల డేటా, మాల్వేర్‌లు ఇలా రకరకాల రహస్య సమాచార విక్రయాలు అందులో జరిగిపోతున్నాయి. తమ సమాచారం ఎవరికీ తెలియకుండా ఉండడానికి అక్రమ వ్యాపారాలు చేసేవారు, ఉగ్రవాదులు దీనిని వినియోగిస్తారు. డార్క్ వెబ్ కార్యకలాపాలు ఎన్‌క్రిప్షన్‌తో ఉండడం వల్ల వాటిని తెలుసుకోవడం చాలా వరకూ కష్టం.

## పెంచిన హైదరాబాద్ మెట్రో రైలు ఛార్జీల సవరణ

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్ : హైదరాబాద్ మెట్రో రైలు యాజమాన్యం కీలక నిర్ణయం తీసుకుంది. ఇటీవల పెంచిన మెట్రో ఛార్జీలను సవరించింది. పెంచిన ఛార్జీలను 10 శాతం తగ్గిస్తూ మెట్రో యాజమాన్యం నిర్ణయం తీసుకుంది. తగ్గిన ఛార్జీలు మే 24 నుంచి వర్తించనున్నాయి. ఇటీవల కనీస ఛార్జీ రూ.10 నుంచి రూ.12కి, గరిష్ఠ ఛార్జీ రూ.60 నుంచి 75కి పెంచుతున్నట్లు హైదరాబాద్ మెట్రో రైల్ సంస్థ ప్రకటించిన విషయం తెలిసిందే.

## గుల్జార్‌హౌస్ సమీపంలో అగ్నిప్రమాదం.. ముగిసిన క్లూస్ టీమ్ విచారణ

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: చార్మినార్ గుల్జార్‌హౌస్ సమీపంలోని ఓ భవనంలో జరిగిన అగ్ని ప్రమాద ఘటనపై క్లూస్ టీమ్ అధికారుల విచారణ పూర్తయింది. ఇంటి లోపలికి వెళ్లి క్లూస్ టీమ్ ఘటనా స్థలాన్ని పరిశీలించింది. గోడలు బీటలు వారినట్లు అధికారులు గుర్తించారు. భవనం కూలిపోయే అవకాశం ఉన్నట్లు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. భవనంలో 14 ఏసీలు ఉన్నట్లు అధికారుల విచారణలో వెల్లడైంది. ఆదివారం జరిగిన ఈ ఘటనలో 17 మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. దీనిపై ప్రస్తుతం దర్యాప్తు కొనసాగుతోంది. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున పరిహారం ఇవ్వనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం పరిహారం ప్రకటించింది. మరోవైపు ఈ ఘటనపై రాష్ట్ర మానవ హక్కుల సంఘం స్పందించింది. 17 మంది మృతిపై జూన్ 30లోగా నివేదిక సమర్పించాలని సీఎస్‌తోపాటు హైదరాబాద్ సీపీ, అగ్నిమాపక డీజీ, టీఎస్ఎస్పీడీసీఎల్ చీఫ్ ఇంజినీర్లకు ఆదేశాలు జారీ చేసింది.

## ధర్మారంలో కాంగ్రెస్, భారాస పోటాపోటీ ప్రదర్శనలు.. ఉద్రిక్తత

మొదటిపేజీ తరువాయి

ధర్మారం: పెద్దపల్లి జిల్లా ధర్మారంలో కాంగ్రెస్ , భారాస పోటాపోటీ ప్రదర్శనలతో ఉద్రిక్తత చోటుచేసుకుంది. మండలంలో తామంటే తామే అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామంటూ ఇరు పార్టీల నేతలు బహిరంగ చర్చలకు సవాళ్లు విసురుకున్నారు. ఈ క్రమంలో పట్టణంలోని ప్రధాన కూడలి వద్దకు చేరుకోవడంతో ఉద్రిక్త పరిస్థితి తలెత్తింది. పోలీసులు అక్కడికి చేరుకుని ఇరు పార్టీల నేతలను నియంత్రించారు.

గత నాలుగైదు రోజులుగా కాంగ్రెస్, భారాస నేతల మధ్య సవాళ్లు, ప్రతిసవాళ్లు కొనసాగుతున్నాయి. మంగళవారం సంత ఉండటంతో ఇబ్బంది కలుగుతుందని భావించిన కాంగ్రెస్ నేతలు.. చర్చకు నంది మేడారానికి రావాలని సూచించారు. ఈ క్రమంలో మంగళవారం ఉదయం నంది మేడారానికి కాంగ్రెస్ నేతలు చేరుకున్నారు. అదే సమయంలో భారాస నేతలు ధర్మారం బస్టాండ్ ప్రాంతం నుంచి ర్యాలీగా ప్రధాన కూడలికి బయల్దేరారు. పోలీసులు వారిని మధ్యలో అడ్డుకున్నారు. కాసేపటి తర్వాత కాంగ్రెస్ శ్రేణులు ధర్మారం కూడలికి చేరుకున్నాయి. దీంతో అక్కడికి భారాస నేతలు చేరుకున్నారు. ఇరు పార్టీల నేతల పోటాపోటీ నినాదాలతో ఉద్రిక్తత నెలకొంది. రెండు పార్టీల నేతలను పోలీసులు నియంత్రించారు. అనంతరం కాంగ్రెస్ నేతలు అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి అక్కడి నుంచి వెళ్లారు. పెద్దపల్లి సీఐ ప్రవీణ్‌కుమార్, ధర్మవరం ఎస్సై లక్ష్మణ్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

## వాడరేవు సమీపంలో కారు ప్రమాదం.. ముగ్గురు విద్యార్థులు దుర్మరణం



చీరాల గ్రామీణం: కారు బోల్తా పడి ముగ్గురు మృతి చెందగా, మరో ఐదుగురికి తీవ్ర గాయాలైన ఘటన బాపట్ల జిల్లా చీరాల మండలం వాడరేవు సమీపంలోని జాతీయ రహదారిపై చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గుంటూరులోని ఓ పాలిటెక్నిక్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు ఇన్నోవా కారులో వాడరేవు చేరుకున్నారు. సరదాగా గడిపి సాయంత్రం తిరిగి కారులో గుంటూరు బయలుదేరారు. ఈ క్రమంలో వీరు ప్రయాణిస్తున్న కారు చక్రం ఊడిపోవడంతో పల్టీలు కొట్టింది.

ఈ ప్రమాదంలో అజయ్, కార్తీక్, నాయక్‌లు కారులో నుంచి కిందపడటంతో తలకు తీవ్రగాయాలై మృతి చెందారు. వాహనంలో ఉన్న దేవదత్త, శామ్యూల్, హొసన్న, విష్ణు శశాంక్, తనుష్‌లు తీవ్రంగా గాయపడ్డారు. వీరిని చీరాల ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. సమాచారం తెలుసుకున్న చీరాల డీఎస్పీ మొయిన్, రూరల్ సీఐ శేషగిరిరావు, ఎస్సై చంద్రశేఖర్ ఘటనా స్థలికి చేరుకొని పరిశీలించారు.

# ఆధ్యాత్మిక వాతావరణంలో భక్తులు స్వామి వారిని దర్శించుకునేలా చూడాలి

- పెద్ద హనుమాన్ జయంతి కి 800 మంది సిబ్బందితో పటిష్ట భద్రత
- సీసీ కెమెరాలు ద్వారా నిరంతర పర్యవేక్షణ
- జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**జగిత్యాల (మన వెలుగు) మే 20 :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొండగట్టు లో పెద్ద హనుమాన్ జయంతి సందర్భంగా ఆధ్యాత్మిక వాతావరణంలో భక్తులు స్వామి వారిని దర్శించుకునేలా,ఎలాంటి అవచినీయ సంఘటనలు జరగకుండా 800 మంది పోలీస్ సిబ్బందితో పటిష్టమైన భద్రత ఏర్పాటు చేశామని జిల్లా ఎస్పీ తెలిపారు. బందో బస్తుని 4 సెక్టార్స్ గా విభజించి 3 షిఫ్టుల పద్దతిన విధులు కేటాయించడం జరిగిందిని అన్నారు.ఈ సందర్భంగా హనుమాన్ జయంతి బందోబస్తుకు వచ్చిన పోలీసు అధికారులు సిబ్బందిని ఉద్దేశించి ఎస్పీ మాట్లాడుతూ..... పెద్ద హనుమాన్ జయంతి సందర్భంగా ఆలయానికి పెద్ద ఎత్తున భక్తులు వచ్చే అవకాశం ఉందని, ఏలాంటి నేరాలకు తావులేకుండా, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా విధులు నిర్వహించాలని సూచించారు. ఏదైనా సమస్య ఎదురైతే జిల్లా పోలీస్ అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. సుదూర ప్రాంతాల నుంచి స్వామి వారి దర్శనానికి వచ్చే భక్తులకు పోలీస్ సిబ్బంది ఓపికతో సలహాలు,సూచనలు ఇస్తూ భక్తుల మన్ననలు పొందేలా





విధులు నిర్వర్తించాలని,ఎక్కడ కూడా అసౌకర్యం కలగ కుండా అందరూ సమన్వయంతో విధులు నిర్వహిస్తూ జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలన్నారు. ముఖ్యంగా దేవస్థానం,మాల విరమణ వద్ద విధుల్లో ఉన్న సిబ్బంది అప్రమత్తంగా ఉండి భక్తులు క్యూ లైన్ పాటించేలా చూడాలని,భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా 24 గంటలు పోలీస్ నిఘా ఉంచాలని ప్రతి ఒక్క భక్తుడు ప్రశాం తమైన వాతావరణంలో ఆంజనేయ స్వామిని దర్శించు కుని క్షేమంగా తిరిగి వెళ్లేవిధంగా ప్రతి పోలీస్ బాధ్యతగా విధులు నిర్వర్తించాలన్నారు.

**పార్కింగ్ ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు :-**

ఈ సంవత్సరం భక్తుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నందున భారీ సంఖ్యలో వచ్చే వాహనాలను క్రమ పద్ధతిలో పార్కింగ్ చేసేలా చూడాలని,ట్రాఫిక్ ,పార్కింగ్ ప్రదేశాల్లో విధుల్లో ఉన్న సిబ్బంది ట్రాఫిక్ జామ్ అవకుండా నియంత్రణ చేయాల న్నారు. రాత్రి వేళలో ప్రమాదాలు జరగకుండా స్టాపర్స్, కోన్స్, స్టిక్కర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

**హనుమాన్ జయంతి సందర్భంగా కాలి నడకన వచ్చే భక్తులు రోడ్డుపైన వెళ్ళే వాహనాలు గమనిస్తూ నడవాలి :-**

హనుమాన్ దీక్ష తీసుకున్న దీక్షపరులు కాలినడకన కొండగట్టుకు వచ్చే సమయం లో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా రేడియం స్టికర్స్ ను వారి బ్యాగులకు, జెండా కు అంటించడం జరిగింది. రోడ్డు కు ఇరువైపులా నడుస్తున్న పుడు జాగ్రత్తగా ఉండాలని వాహనాలను గమనిస్తూ తమ యొక్క గమ్యస్థానానికి చేరుకోవాలని జిల్లా ఎస్పీ సూచిం చారు.ఈ కార్యక్రమంలో డిఎస్పిలు వెంకట రమణ, రాము లు, %వాదీ% ఇన్స్పెక్టర్ అరిఫ్ అలీ ఖాన్,సి.ఐ లు రవి ,రామ్ నరసింహారెడ్డి, సురేష్ ,అనిల్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు వేణు, వివిధ జిల్లాలకు చెందిన సి.ఐలు, ఎస్ఐ లు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ తో నవవరుడు మృతి

- పెళ్ళింట్లో చావుడప్పు
- 18న విజయవాడలో పెళ్లి నిన్న స్వగ్రామం కోడి పుంజుల తండాలో మరణం
- రిసెప్షన్ ఏర్పాట్లలో ఉండగా పెళ్ళికొడుకును కాటేసిన కరెంట్

**మహబూబాబాద్ ప్రతినిధి (మన వెలుగు) మే 20 :** 18వతేదీన అంగరంగ వైభవంగా వధువు ఇంట్లో విజయవాడలో వివాహం జరిగింది. కళ్యాణవేడుక, అప్పగింతలు అన్ని పూర్తి చేసుకొని నిన్న 19 వ తేదిన తెల్లవారుజామున వరుడు సతీసమేతంగా బయ్యారం మండలంలోని కోడిపుంజులతండా లోని తమ ఇంటికి చేరుకున్నాడు. 19 వ తేదీన రిసెప్షన్ ఉండడంతో బంధుమిత్రులందరికీ విందుబోజనాల ఏర్పాట్లు చకచకా జరుగుతున్నాయి. అంతలోనే పెనువిషాదం చోటుచేసుకుంది. మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం కోడిపుంజుల తండాలో విద్యుత్ షాక్‌తో నవవరుడు మృతిచెందగా ఈ హటాత్ సంఘటనతో వధువు తీవ్ర అస్వస్థతకు గురై ఆసుపత్రిలో చికిత్స





పొందుతోందికోడిపుంజుల తండా వాసి ఇస్లావత్ నరేష్ కు, విజయవాడకు చెందిన జాహ్నవితో ఈనెల 18న విజయవాడలో వివాహం జరిగింది. నిన్న నూతన జంట వరుడి స్వగ్రామానికి చేరుకున్నారు. మంగళవారం వరుడి ఇంట్లో రిసెప్షన్ జరగాల్సి ఉండగా. ఉదయం ఇంట్లోని బోరు మోటరు కోసం విద్యుత్ వైర్లు సరిచేస్తుండగా నూతన వరుడు నరేష్ కు షాక్ తగిలింది. దీంతో అతడు అక్కడికక్కడే మృతిచెందారు.జాహ్నవి కూడా అస్వస్థతకు గురయింది. దీంతో కుటుంబ సభ్యులు ఆమెను మహబూ బాబాద్ జిల్లా ఆసుపత్రికి తరలించారు. పెండ్లివేడుక సందర్భంగా బంధుమిత్రులు, కుటుంబ సభ్యులంతా ఆనందోత్సాహాలతో ఉన్నసమయంలో ఈ ఘటన చేసుకో వడంతో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి.

## నాలుగు లేబర్ కోడులను రద్దుచేసి 44 కార్మిక చట్టాలను అమలు చేయాలి

**మెట్ పల్లి (మన వెలుగు) మే 20 :** ఏఐటీయూసీ, ఐఎఫ్టియు సంఘం ఆధ్వర్యంలో ఈరోజు దేశవ్యాప్త సమ్మె వాయిదా పడినందుకు అన్ని



కార్మిక సంఘాల పిలుపుమేరకు నిరసన కార్యక్రమము లో భాగంగా మున్సిపల్ కార్మికులు, హమాలీ కార్మికులు, బీడీ కార్మికులు, రైతు కూలీలతో కలిసి ఆర్డీవో కార్యాలయంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏఐటియుసి, ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకులు ఎండి ఉస్మాన్, చింత భూమేశ్వర్, మాట్లాడారు కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మికులకున్న 44 కార్మికుల చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడులుగా చేసినారు 8 గంటల పని దినాలను కాకుండా రోజుకు 12 గంటలు పని చేయాలని కేంద్ర ప్రభుత్వం యాజమాన్యాలకు వత్తాసు పలుకుతుంది దీని వలన కార్మికులకు నష్టం జరుగుతుందని అన్నారు దేశంలో ఒక పక్కా నిరుద్యోగం పెరుగుతుంటే ఉపాధి పెరుగుదల 1.5 శాతం మాత్రమే అంటే దేశంలో నిరుద్యోగ భూతం ఎంత దారుణంగా కారాల నృత్యం చేస్తుందో ఊహించుకోవచ్చు పురుష కార్మికులు రోజుకు 242 రూపాయల వరకే సంపాదిస్తున్నారు మహిళా కార్మికులు 159 రూపాయల వరకే సంపాదిస్తున్నారు అని ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయి దేశవ్యాప్తంగా అన్ని కార్మిక సంఘాల పిలుపులో భాగంగా ఈరోజు మెట్టుపల్లి పట్టణంలో ఏఐటియుసి, ఐఎఫ్టియు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో అన్ని కార్మిక సంఘాలు ఏఐటీయూసీ, ఐఎఫ్టీయూ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## మేము సైతం దేశం కోసం అనే నినాదంతో ఇందూరు ప్రజలు






- త్రివిధ దళాల సేవలకు కృతజ్ఞత
- అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ

**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) మే 20 :** ఆపరేషన్ సింధూర్ పేరిట జరిపిన దాడికి యావత్ భారతదేశం వారి వెంట ఉందని అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ అన్నారు. ఆపరేషన్ సిందూర్ విజయం" త్రివిధ దళాల సేవలకు కృతజ్ఞతగా సిటిజెన్స్ ఫర్ నేషనల్ సెక్యూరిటీ ఇందూరు జిల్లా ఆధ్వర్యంలో మేము సైతం దేశం కోసం అనే నినాదంతో సోమవారం సాయంత్రం నిజామాబాద్ నగరంలోని శివాజి చౌక్ ఆర్.ఆర్. చౌరస్తా వద్ద తిరంగా యాత్ర జరిగింది.ఈ కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే ధన పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ సైనికులకు ఇందూరు ప్రజలు మేము సైతం వెంట ఉంటామని ప్రకటించడం గర్వంగా ఉందన్నారు. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తూ ప్రజల ప్రాణాలను తీసిన పాకిస్తాన్ ఉగ్రవాదులకు మన సైనికులు తగిన గుణపాఠం చెప్పారన్నారు. భరతమాత వేషధారణలో.. సైనికుల వేషధారణలో చిన్నారులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అదేవిధంగా భారీ భరతమాత విగ్రహం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. భారత్ మాతాకీ జై అంటూ నినాదాలతో ర్యాలీలో ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి, మాజీ ఎమ్మెల్యే యెండల లక్ష్మీనారాయణ, పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి, మాజీ ఫ్లోర్ లీడర్ స్రవంతిరెడ్డి, నాయకులు కృపాకర్ రెడ్డి, రాజ్ కుమార్ సుబేదార్, మాజీ కార్పొరేటర్లు, యువత, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతూ ఓ మహిళ ఆత్మహత్య

**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) మే 20 :** నిజామాబాద్ నగరం నాలుగో టోన్ వినాయక్ నగర్ ఏరియాలోని అనారోగ్యంతో బాధపడుతూ ఓ మహిళ ఉరి వేసుకొని ఆత్మ హత్యకు పాల్పడింది. ఈ ఘటన నగరం లోని నాలుగవ టౌన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్ఐ శ్రీకాంత్ తెలిపిన వివరాల ప్రకారం..నగరంలోని వినాయక్ నగర్ కు చెందిన దోమల చంద్రకళ(55),గత కొన్ని రోజులుగా అనారోగ్యం కారణంగా బాధపడుతూ



ఇంట్లో ఎవ్వరు లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు.భర్త ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐఐ శ్రీకాంత్ తెలిపారు.

## విద్యాశాఖ అనుమతి లేని ప్రైవేట్ స్కూల్స్ పై చర్యలు తీసుకోవాలి

- పి డి ఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ డిమాండ్




**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) మే 20 :** విద్యాశాఖ అనుమతులు లేకుండా అడ్మిషన్ చేపడుతున్న ప్రైవేట్ స్కూల్స్ పై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని పి డి ఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నిజామాబాద్ నగరంలో కోటగల్లి నీలం రామచంద్రయ్య భవన్లో పి డి ఎస్ యూ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లాలో సీబీఎస్ సిలబస్ పేరుతో బిల్డింగ్ పూర్తి కాకముందే శ్రీ చైతన్య విద్యా సంస్థలు అడ్మిషన్స్ చేపడుతున్నారని, ఇతర ప్రైవేట్ స్కూల్స్ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా తోకల పేర్లు పెట్టుకొని రోబోటిక్స్ ఏసీ క్లాస్ రూమ్స్, రాయితీల పేరుతో విద్యార్థులను వారి తల్లిదండ్రులను మోసం చేస్తూ అడ్మిషన్స్ చేసుకుంటు లక్షల రూపాయలు వసూలు చేస్తున్నారని, కొన్ని పేరు పొందిన ప్రైవేట్ స్కూల్స్ డొనేషన్స్ వసూలు చేస్తున్నారని వీటిని అరికట్టాల్సిన బాధ్యత విద్యాశాఖ అధికారుల పైన ఉందని, ముందస్తుగా పుస్తకాలు తీసుకోవాలని విద్యార్థుల ను ఒత్తిడి గురి చేస్తున్నారని, వీటి పైన కఠిన చర్యలు తీసుకోకపోతే పిడిఎస్ యూ ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యూ జిల్లా నాయకులు మనోజ్,నగర సాయి కిరణ్, ప్రవేష్ ,ప్రసాద్ , రాజు తదితరులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఒకరికి జైలు శిక్ష



**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) మే 20 :** మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన ఒకరికి న్యాయస్థానం జైలు శిక్ష విధించినట్లు నగరంలోని ఐదో టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్సై ఎం గంగాధర్ తెలిపారు. సోమవారం డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించగా.. నాగారం ప్రాంతానికి చెందిన ఉల్లెంగ సాయిలు మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడ్డాడు. అతడిని సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ ఎదుట మంగళవారం హాజరుపర్చగా న్యాయమూర్తి రెండు రోజుల జైలు శిక్ష విధించారు. మద్యం సేవించి వాహనాలు నడిపిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్సై గంగాధర్ స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ నిబంధనలను పాటించాలని ఆయన సూచించారు.

## బస్ స్టాప్ లను పునరుద్ధరించాలి

- మాజీ సర్పంచ్ మర్రిమల్లారెడ్డి

**పినపాక (మనవెలుగు) మే 20 :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రకటించిన నాటినుండి అన్ని గ్రామాల మెయిన్ రోడ్డు కూడలి దగ్గర బస్ స్టాప్ లను రిక్వెస్ట్ బస్ స్టాప్ లను రద్దుచేసి అశ్వాపురం మండలంలోని అశ్వాపురం, మొండి కుంట తప్ప మిగతా గ్రామాల బస్సు స్టాప్ లను రద్దుచేసి ప్రయాణికులకు



ఇబ్బందులకు గురి చేయడం జరిగింది. ఆయా గ్రామాల ప్రయాణికులు ఇతర ప్రాంతాలకు వెళ్లాలన్న తమ గ్రామాలకు తిరిగి రావాలన్న పై రెండు గ్రామాలకు వెళ్లి బస్సు ఎక్కవలసిన పరిస్థితి ఉంది. కావున ఆయా గ్రామాల ప్రయాణికుల ఇక్కట్లను దృష్టిలో పెట్టుకొని తక్షణమే అన్ని గ్రామాల మెయిన్ రోడ్డు కూడలి దగ్గర గతం లో వున్న రిక్వెస్ట్ బస్ స్టాప్ లను పునరుద్ధరించాలని కోరుతున్నా మని కావున ప్రభుత్వం మరియు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ డిపో మేనేజర్లు తక్షణమే అన్ని గ్రామాల దగ్గర బస్ స్టాప్ ఏర్పాటు చేయవలసిందిగా కోరుతున్నారు.

# భూ భారతి అర్జీలపై పక్కాగా క్షేత్రస్థాయి విచారణ

## - కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) మే 20 :** భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న భూ భారతి చట్టం కింద దాఖలైన దరఖాస్తులను నిశితంగా పరిశీలన జరుపుతూ, పక్కాగా క్షేత్రస్థాయి విచారణ చేయాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు రెవెన్యూ బృందాలకు సూచించారు. పైలెట్ ప్రాజెక్టు కింద మెండోరా మండలంలోని అన్ని గ్రామాలలో భూ భారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించి రైతులు, ప్రజల నుండి భూ సంబంధిత అంశాలపై అర్జీలు స్వీకరించిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో వచ్చిన అర్జీలపై రెవెన్యూ అధికారులు, సిబ్బందితో కూడిన బృందాలు క్షేత్రస్థాయిలో నిర్వహిస్తున్న విచారణ ప్రక్రియ తీరును కలెక్టర్ మంగళవారం స్వయంగా పరిశీలించారు. మెండోరా మండలంలోని బుస్సాపూర్, దూదిగాంలను సందర్శించి, ఫీల్డ్ ఎంక్వయిరీ జరుపుతున్న విధానాన్ని నిశిత పరిశీలన జరిపారు. క్షేత్రస్థాయి పరిశీలన చేస్తున్న క్రమంలో దరఖాస్తుదారులు స్థానికంగా ఉన్నారా, లేదా



అన్నది గమనించారు. అర్జీదారులతో భేటీ అయ్యి వారు ఏ అంశాలపై దరఖాస్తులు చేసుకున్నారు అనే వివరాలను కలెక్టర్ ఆరా తీశారు. రెవెన్యూ బృందాలు క్షేత్ర విచారణ సందర్భంగా పరిశీలిస్తున్న అంశాల గురించి వారిని అడిగి తెలుసుకుని పలు సూచనలు చేశారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలిస్తూ, భూ భారతి చట్టంలోని నిబంధనలకు అనుగుణంగా ఫీల్డ్ వెరిఫికేషన్ చేయాలని ఆదేశించారు. అనంతరం కలెక్టర్ మెండోరా మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న డెస్క్ వర్క్ ప్రక్రియను కలెక్టర్ తనిఖీ చేశారు. డెస్క్ వర్క్ ద్వారా



రెవెన్యూ రికార్డులతో దరఖాస్తులోని వివరాలను సమగ్రంగా పరిశీలన చేసుకోవాలని, అనంతరం క్షేత్రస్థాయికి వెళ్లి నిబంధనలకు అనుగుణంగా విచారణ జరపాలన్నారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా భూభారతి చట్టాన్ని ప్రవేశపెట్టినందున ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా డెస్క్ వర్క్, ఫీల్డ్ వెరిఫికేషన్ లను నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. కలెక్టర్ వెంట ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్, తహసీల్దార్లు శ్రీకాంత్, మల్లయ్య, కిరణ్మయి, సంతోష్, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

# జిల్లా ప్రధాన ఆస్పత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్





**మహబూబాబాద్ ప్రతినిధి (మన వెలుగు) మే 20 :** మహబూబాబాద్ పట్టణంలోని ప్రధాన ఆసుపత్రిని మంగళ వారం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఆస్పత్రిలోని ఆరోగ్యశ్రీ బ్లాక్, యూరాలజీ బ్లాక్, జనరల్ వార్డ్, పరిసరాలను, హాస్పటల్ ఇన్ పేషెంట్, ఔట్ పేషంట్, డాక్టర్స్ సిబ్బంది హాజరు పట్టికలను పరిశీలించారు.ఆస్పత్రికి వస్తున్న పేషెంట్లకు అందిస్తున్న సేవల వివరాలు సూపరెంటెంట్ డాక్టర్ శ్రీనివాస్ ఆర్ఎంఓ డాక్టర్ జగదీష్ లను అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలో వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉంటూ నిరంతరం సేవలు అందించాలని, హాస్పిటల్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.సదరం క్యాం పుల నిర్వహణ (వైద్య పరీక్షల) కోసం ఆస్పత్రిలో అనువైన ప్రదేశంలో వారి కి సేవలు అందించడానికి యుఐడి (బ్లాక్) నిర్మాణ ప్రతిపాదిత స్థలాన్ని పరిశీలించారు.స్పెషలైజేషన్ మానసిక, కంటి, చెవి, ముక్కు, దంతాల, విభాగం తదితర వినికిడి లోపం ఉన్న వారిని పరీక్షల కోసం తగిన ఏర్పాట్లను చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆసు పత్రికి వచ్చే పేషెంట్,లకు ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ద్వారా స్వచ్ఛమైన పదార్థాలను అందించాలన్నారు. ఆస్పత్రి లో పార్కింగ్, వైద్య విభాగాలు,సానిటేషన్ నిర్వహణ తదిత రాంశాలపై కలెక్టర్ తగు సూచనలు చేశారు.కలెక్టర్ వెంట డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, డిఈ, ఏఈ, శంకర్, సంబంధిత విభాగాల సిబ్బంది ఉన్నారు.

# అధికారుల అలసత్వం వెల్లుల పెద్ద చెరువుకు శాపం



## - కంతి హరికుమార్

**మెట్ పల్లి (మన వెలుగు) మే 20 :** వర్షాకాలం సమీపిస్తున్న వెల్లుల్ల పెద్ద చెరువు మరమ్మత్తులకు నోచుకోవడం లేదని వెల్లుల్ల మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు కంతి హరికుమార్ ఆరోపించారు. మంగళవారం సంఘ సభ్యులందరితో తరలివచ్చి మెట్పల్లి ఆర్డీవో కు వినతిపత్రం సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడారు. దశాబ్ద కాలంగా శిథిలావస్థకు చేరిన పెద్ద చెరువు ప్రధాన తూము, మినీ తూములను మరమ్మత్తులు చేసి వాటిని పునరుద్ధరించాలని గత కొంతకాలంగా సంబంధిత ఎస్సారెస్పీ అధికారులకు వినతి పత్రాలు సమర్పించినా చలనం లేదని మండిపడ్డారు. ప్రతి సీజన్ వర్షాకాలంలో భారీగా వచ్చి చేరిన వరద నీటితో చెరువుకు గండ్లు పడి సమీపంలోని రోడ్లు, పొలాలు కోతకు గురవుతున్నాయని, గతంలో అనుబంధ గ్రామమైన మాసాయిపేట రోడ్డు పూర్తిగా కొట్టుకుపోగా, పొలాల్లో ఇసుక మేటలు వేసి రైతులు తీవ్రంగా నష్టపోయారని అన్నారు. వందల ఎకరాల ఆయకట్టుకు సాగు నీరు అందించే పెద్ద చెరువు పై స్థానిక మత్స్యకారులు చేపలు పట్టి జీవనోపాధి పొందుతున్నారని అన్నారు. శిథిలావస్థకు చేరిన చెరువులు, కుంటలను పరిశీలించి యధావిధిగా పునరుద్ధరించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించినా.. అధికారుల నుండి స్పందన లేకపోవడం విస్మయం కలిగిస్తుందని అన్నారు. దీనిపై ప్రభుత్వ యంత్రాంగం తక్షణమే స్పందించి యుద్ధ ప్రాతిపదికన శిథిలావస్థకు చేరిన తూములను పునరుద్ధరించి, పెద్ద చెరువు వరద నీటి ప్రమాదానికి గురికాకుండా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ కమిటీ సభ్యులు టేల రాజయ్య, మంచాల జలపతి, ధ్యావని సత్తయ్య, పోచయ్య, చిన్న రాజయ్య, పర్రె చిన్నయ్య, భానుచందర్, బొబ్బిలి శంకర్, ముంజయ, అశోక్ రాజేశ్వర్ నీలి రాజారెడ్డి విద్యాసాగర్, సూర్యం తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు విక్రయిస్తే కేసులే.. రైతులు ప్రలోభాలకు మోసపోవద్దు

## - వ్యవసాయ అధికారి మహేష్ చంద్ర చటర్జీ

**పినపాక (మన వెలుగు) మే 20 :** అశ్వాపురం మండలం లో ఫెర్టిలైజర్స్ దుకాణాలు, విత్తనాల షాపుల్లో రైతులకు కల్తీ విత్తనాలు, నకిలీ ఎరువులు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అశ్వాపురం వ్యవసాయ అధికారి మహేష్ చంద్ర చటర్జీ హెచ్చరించారు. వర్షాకాలం ప్రారంభం అవుతున్నందున రైతులు విత్తనాలు కొనుగోలు కోసం షాపులకు వెళ్తారన్నారు. దీనిని ఆసరాగా చేసుకుని విత్తన విక్రేతలు రైతులకు నకిలీ విత్తనాలు అంటగట్టే ప్రమాదం ఉందన్నారు. విత్తన విక్రేతలు నకిలీ విత్తనాలు విక్రయించవద్దన్నారు. షాపుల్లో విత్తనాల స్టాక్, సెల్లింగ్ రిజిస్టార్లు, బిల్లులు తప్పనిసరిగా ఉండలని. నాణ్యమైన విత్తనాలు, ఎరువులు ఎమ్మార్పీ నిబంధనలకే అమ్మాలని సూచించారు. నిబంధనలు పాటించకుంటే డీలర్ల లైసెన్స్‌లు రద్దు చేస్తామని హెచ్చరించారు. నకిలీ విత్తనాలు, ఎరువులు అమ్మితే క్రిమినల్ కేసులు నమోదు చేయిస్తామన్నారు. రైతులు ఏది కొన్నా రశీదు తప్పక తీసుకోవాలన్నారు. నకిలీ విత్తనాలను అరికట్టేందుకు విత్తన, ఎరువుల దుకాణాల్లో రైతులు రసీదులు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు.రైతులు ప్రలోభాలకు మోసపోవద్దు రైతులు విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు లైసెన్స్‌దారుల దుకాణాల్లో కొనుగోలు చేసి రశీదు తప్పక తీసుకోవాలన్నారు. అనుమతి లేని విత్తనాలు అమ్మిన వారిపై పీడీ యాక్ట్ కేసు నమోదు చేయడం జరుగుతుందన్నారు. విత్తనాలు, పురుగు మందులు, ఎరువులు రైతు పేరుమీదనే బిల్లులు పొంది వాటిని పంటకాలం పూర్తయ్యే వరకు జాగ్రత్తగా దాచి ఉంచుకోవాలన్నారు. విత్తన మొలక శాతంతో ఇబ్బందులు కలిగినట్లయితే విత్తనాలు 10 నుంచి 20 రోజులతో వాటికి సంబంధించిన బిల్లులతో వ్యవసాయాధికారులకు రాతపూర్వకంగా ఫిర్యాదు చేయాలన్నారు. నేలలో తగిన తేమ శాతం ఉన్నప్పుడే విత్తనం వేయాలని రైతులకు సూచించారు.



# మొదటి విడతగా 3200 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు

- షాదీ ముబారక్,కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ చేసిన రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి
- మహిళలను కోటీశ్వర్లు చేయడమే ప్రభుత్వ ధ్యేయం



**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) మే 20 :** నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలోని ఏడు మండలాలకు సంబంధించిన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి పంపిణీ చేశారు. మంగళవారం నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూపతిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు నిరుపేదలకు ఎంతో ఆసరాగా ఉన్నాయన్నారు. నిజామాబాద్ నియోజకవర్గంలోని, నిజామాబాద్ రూరల్ మండలంలోని 29 మంది లబ్ధిదారులకు,మోపాల్ మండలంలోని 25 మంది లబ్ధిదారులకు,డిచ్పల్లి మండలంలోని 70మంది లబ్ధిదారులకు,ఇందల్వాయి మండలంలోని 15 మంది లబ్ధిదారులకు, జక్రాన్ పల్లి మండలంలోని 50మంది లబ్ధిదారులకు,సిరికొండ మండలంలోని 19 మంది లబ్ధిదారులకు మొత్తం 208 మంది లబ్ధిదారులకు కళ్యాణ్ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను అందజేసినట్లు తెలిపారు. అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న మరో పథకం ఇందిరమ్మ ఇండ్లు అని నిరుపేదల సొంతింటి కల నెరవేర్చడానికి నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం లో మొదటి విడతగా సొంతగా భూమి ఉన్న వారికి 3200 ఇండ్లను మంజూరు పత్రాలను ఇచ్చామన్నారు. కొంతమంది లబ్ధిదారులు ఇల్లు కట్టుకోవడానికి ముగ్గు పోసుకోవడం జరిగిందన్నారు. కొంతమంది లబ్ధిదారులు బేస్ మీద వరకు కట్టినవారికి లక్ష రూపాయలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పీసీసీ డెలికేట్ శేఖర్ గౌడ్, వివిధ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అమృతపూర్ గంగాధర్,చిన్నారెడ్డి,నవీన్ గౌడ్,రవి,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు,సీనియర్ నాయకులు, కార్యకర్తలు,లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# విపక్షాలు ఎలా నోటీసులు ఇస్తారు ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్

సరస్వతి పుష్కరాల్లో ప్రజాప్రతినిధులుకు ఎవరికి అవమానం జరుగలేదనీ ..ఈ విషయంలో ఎవరిని నిందిచాల్సిన అవసరం లేదనీ పేర్కొన్నారు
కాళేశ్వరం కమిషన్ కేసీఆర్,హరీష్ రావు,ఈటెల రాజేందర్ నోటీసులు విపక్షాలు ఎలా నోటీసులు ఇస్తారు అని అంటున్నారుకాళేశ్వరం ఆనాటి సిఎం,ఇరిగేషన్,ఆర్థిక మంత్రి వివరణ ఇవ్వాల్సిన అవసరం ఉందనీ సూచించారుకాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామిక కోణంలో నిర్ణయం తీసుకుంటుంది...అందుకే కమిషన్ వేశాం అని తెలిపారు ఈటెల రాజేందర్ ని కేసీఆర్ కావాలనే బిజెపి లోకి పంపారా??ఈటెల రాజేందర్ బిఆర్ఎస్ తప్పు చేసి బిజెపిలోకి వచ్చారా?ఇప్పుడు బిజెపి వారిని కాపాడుతుందా?తప్పు ఎవరు చేసిన జైలుకి వెళ్ళాల్సిందే...అది ఎవరైనాతెలంగాణ దొంగలకు దొంగల దొడ్డిగా మార్చారు
3 ఏళ్లలో ఒక్కపిల్లర్ పోతే ఏం అవుతుంది అని కేసీఆర్ అంటున్నాడనీ విమర్శించారు
నాగార్జున సాగర్,శ్రీశైలం ఎందుకు ఒక్క పిల్లర్ కూడా కూలలేదనీ
గతంలో గవర్నర్ కాళేశ్వరరావు అన్నారు ఇప్పుడు కూలగానే నోవేశ్వర్ రావు అంటున్నాడు
ప్రాజెక్ట్ కోసం భూదందా చేసేవారిలా ఇష్టం వచ్చినట్లు భూములు లాక్కున్నారన్నారు
వీళ్ళ ముగ్గురికి జైలుకి వెళ్ళడానికి అన్ని అర్హతలు ఉన్నాయి
గుడ్డిగా ఆర్థిక అనుమతులు ఎలా ఇచ్చారు ఈటెల రాజేందర్
కాంగ్రెస్ ప్రభుత్వం ఊరికినే భట్ట కాల్చి మీద వేయదనీ పేర్కొన్నారు..రాజ్యాంగ బద్దంగా వ్యవహరించి విచారణ చేసి చర్యలు తీసుకుంటాం
చట్టానికి ఎవరు అతీతులు కాదనీ
కేసీఆర్ నిజాయితీ నిరూపించుకుంటే పూలదండలు వేస్తాం అని తెలిపారు
బిజెపి నాయకులర్లా కాంగ్రెస్ బిఆర్ఎస్ ఒకటి అవుతారు అని అన్నారు అందుకే అరెస్ట్ చేయడం లేదు అన్నారు ....ఇప్పుడు మీ నాయకుడు ఉన్నారు
ఈటెల సీల్డ్ కవర్లో ఏదో దాచిపెట్టారో అని అది రాలేదు అనే నోరు జారారనీ ఆరోపించారు
బిజెపి పార్టీని ప్రశ్నిస్తే దేశ ద్రోహులా?
బిజెపి పార్టీ దేశ స్వాతంత్ర్య పోరాటానికి సంబంధం ఏంటి?
కిషన్ రెడ్డి లాంటి బానిసలు ఉండబట్టే ఈ ప్రాంతానికి తీవ్ర నష్టం అని తెలిపారు
బిజెపి అంటే బూతు జనతా పార్టీ

# జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, ఇళ్ల మంజూరుపై సానుకూలంగా స్పందించిన మంత్రులు

- రాష్ట్ర రెవెన్యూ, ఐటీ , పరిశ్రమల శాఖ మంత్రులకు టీయుడబ్ల్యూజే(ఐజేయూ) ఆధ్వర్యంలో వినతి పత్రాలు



జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, ఇళ్లు మంజూరు చేసే విషయమై రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సానుకూలంగా స్పందించారు. మంగళవారం జిల్లాలోని ఎలిగేడు మండలం ముప్పిరితోటలో జరిగిన రెవెన్యూ సదస్సుకు హాజరైన మంత్రులకు టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర ఉపాధ్యక్షులు, జిల్లా అధ్యక్షులు బుర్ర సంపత్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో వినతిపత్రాలు అందజేశారు. జిల్లాలో పని చేస్తున్న అర్హులైన జర్నలిస్టులందరికీ తెలంగాణ ఉద్యమకారులకు ఇస్తున్న విధంగా 250 గజాల ప్రభుత్వ స్థలంతో పాటు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరారు. అలాగే జర్నలిస్టుల కోసం అమలు చేస్తున్న ఆరోగ్యశ్రీ పథకానికి బదులు రూ.10 లక్షల వరకు ఆరోగ్య బీమా కల్పించాలని, వివిధ కారణాల వల్ల మృతి చెందే జర్నలిస్టులకు రైతు బీమా వలే రూ.10 లక్షల వరకు బీమా సౌకర్యం కల్పించాలనీ కోరారు. అక్రిడిటేషన్ కార్డు గల జర్నలిస్టులందరికి ఆర్టీసీ బస్సుల్లో రాష్ట్ర వ్యాప్తంగా ప్రయాణించేందుకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించే విధంగా చొరవ చూపాలని, జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలలు కళాశాలలో జర్నలిస్టుల పిల్లలకు ఫీజుల్లో 50 నుంచి 75% వరకు రాయితీ కల్పించాలని, జిల్లా కేంద్రంతో పాటు మంథని, సుల్తానాబాద్, ఆయా మండల కేంద్రాల్లో ప్రెస్ భవన్ ల కోసం ప్రభుత్వ స్థలాలు కేటాయించి భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలనీ కోరారు. ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించిన రెవెన్యూ శాఖ మంత్రి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తప్పకుండా మీ సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు.

ఇళ్ల స్థలాలపై కలెక్టర్కు ఫోన్ చేసిన మంత్రి శ్రీధర్ బాబు..

జిల్లాలో అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు గాను తమ ప్రభుత్వం సానుకూలంగా ఉందని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు తెలిపారు. జిల్లాలో జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇచ్చేందుకు గాను ఎక్కడెక్కడ ప్రభుత్వ స్థలాలు ఉన్నాయో గుర్తించాలని శ్రీధర్ బాబు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షకు ఫోన్ చేసి ఆదేశించారు. స్థలాలు గుర్తించగానే అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చి తీరుతామని, ఈ విషయమై పెద్దపల్లి, రామగుండం శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు, రాజ్ ఠాగూర్ మక్కాన్ సింగ్ కలిసి మాట్లాడుకుని తమ సమస్యను పరిష్కరిస్తామని శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బుర్రసంపత్ కుమార్ గౌడ్, రాష్ట్ర మఫిషియల్ కమిటీ సభ్యులు సామల హరికృష్ణ, జిల్లా కార్యవర్గ సభ్యులు లింగమూర్తి యాదవ్, భూకల సారయ్య, సీనియర్ జర్నలిస్టులు గుడ్ల శ్రీనివాస్, కేతిరెడ్డి ప్రవీణ్ రెడ్డి, మల్లేష్ యాదవ్, కల్వల శంకర్, తిరుపతి గౌడ్, లక్ష్మీపతి, అశోక్, సతీష్ రెడ్డి, రంజిత్, నాగపురి తిరుపతి, జె లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

# వార్-2 గ్లింప్స్ విడుదల

మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ ప్రస్తుతం బాలీవుడ్ మూవీ 'వార్ 2'లో నటిస్తున్న విషయం తెలిసిందే. అయాన్ ముఖర్జీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతుంది. ఎన్టీఆర్ మొదటిసారి బాలీవుడ్ సినిమాలో నటించనుండటంతో ఈ సినిమా పై భారీ అంచనాలు నెలకొన్నాయి. గతంలో వచ్చిన వార్ సినిమాలో హృతిక్ రోషన్, -టైగర్ ష్రాఫ్ కలిసి నటించారు. ఈ రెండో భాగంగా తారక్ హృతిక్ తలపడనున్నారు. ఇప్పటికే ఈ సినిమా షూటింగ్ చాలా వరకు పూర్తయ్యిందని తెలుస్తుంది.తాజాగా ఎన్టీఆర్ పుట్టిన రోజు సందర్భంగా వార్ 2 గ్లింప్స్ ను విడుదల చేశారు. ఈ మూవీ అప్ డేట్ కోసం తారక్ ఫ్యాన్స్ ఎప్పటినుంచో ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఎట్టకేలకు ఎన్టీఆర్ కు బర్త్ డే విషెస్ తెలుపుతూ.. అదిరిపోయే వీడియోను విడుదల చేశారు. మొత్తనికి ఆగస్ట్ 14 న ప్రేక్షకుల ముందుకు రానుంది.






## కీరవాణిని సన్మానించిన

# పవన్ కళ్యాణ్

మన మూలాల నుంచి పుట్టిన వ్యక్తి అంతర్జాతీయ స్థాయికి ఎదగడం అదృష్టంగా భావిస్తున్నానని ఏపీ డిప్యూటీ సీఎం, అగ్ర కథానాయకుడు పవన్‌కల్యాణ్ అన్నారు. ఆయన కీలక పాత్రలో నటించిన హిస్టారికల్ యాక్షన్ డ్రామా 'హరి హర వీరమల్లు' క్రిష్ జాగర్లమూడి, ఏఎం జ్యోతికృష్ణ దర్శకత్వం వహించారు. ఆస్కార్ అవార్డు గ్రహీత ఎం.ఎం.కీరవాణి స్వరాలు సమకూర్చారు. ఈ సందర్భంగా సంగీత దర్శకుడు కీరవాణి స్టూడియోను సందర్శించిన పవన్ కల్యాణ్ ఆయనను సన్మానించారు. అనంతరం మాట్లాడుతూ.. 'హరిహర వీరమల్లు' కోసం కీరవాణి చేసిన 'సలసల' పాటను 50 సార్లు విన్నా. పౌరుషం తగ్గితే సలసల పాట వింటే పౌరుషం వస్తుందని అన్నారు. తన జీవితాన్ని ప్రభావితం చేసిన అంశాలను కథలుగా మలిచి రాసిన పుస్తకాన్ని ఈ సందర్భంగా డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్‌కు కీరవాణి బహుమతిగా అందించారు. 'మీరు అందుకున్న ఆస్కార్ ఎక్కడ ఉంది' అంటూ ఆప్యాయంగా పవన్ అడగటంతో కీరవాణి తన గదిలోకి వెళ్లి తీసుకొచ్చి మరీ చూపించారు. ఆ అవార్డును పవన్ కల్యాణ్ తన చేతుల మీదుగా మరోసారి కీరవాణికి అందించారు. ఇందుకు సంబంధించిన వీడియోను చిత్ర నిర్మాణసంస్థ విడుదల చేసింది. ఏఎం రత్నం నిర్మాతగా వ్యవహరించిన 'హరి హర వీరమల్లు' జూన్ 12న ప్రేక్షకుల ముందుకురానుంది. నిధి అగర్వాల్ కథానాయిక. బాబీ డియోల్ ప్రతినాయకుడిగా నటిస్తున్నారు.



# రొమాంటిక్ థ్రిల్లర్ నేపథ్యంలో

రీతూవర్మ దేవిక అండ్ డానీ వెబ్ సీరిస్ యంగ్ హీరోయిన్ మన తెలుగు అమ్మాయి రీతూ వర్మ తన అందం, అభినయంతో మంచి గుర్తింపు సంపాదించుకుంది. స్కిన్ షో కి దూరంగా కథకు ప్రాధాన్యమున్న పాత్రలే చేస్తూ దూసుకెళ్తున్నారు రీతూ. రీసెంట్‌గా త్రినాథరావు నక్కిన దర్శకత్వంతో సందీప్ కిషన్ హీరోగా తెరకెక్కిన 'మజాకా' మూవీ తో విజయం సాధించింది. ఇక ఇదే హిట్ జోష్‌లో రీతూ ప్రజంట్ 'దేవిక అండ్ డానీ' అనే రొమాంటిక్ అండ్ థ్రిలింగ్ వెబ్ సిరీస్‌తో రాబోతుంది. ఈ మధ్యకాలంలో థ్రిలింగ్ వెబ్ సిరీస్‌ను చూడాటానికి ప్రేక్షకులు బాగా ఆసక్తి చూపిస్తున్నారు. అందుకే రెటింగ్‌లో కూడా థ్రిలింగ్ చిత్రాలు ముందు స్థానంలో ఉంటున్నాయి. ఇందులో భాగంగా రీతు వర్మ నటిస్తున్న ఈ 'దేవిక అండ్ డానీ' అనే థ్రిలింగ్ వెబ్ సిరీస్‌ను జాయ్ ఫిల్మ్స్ ఈ సిరీస్ నిర్మించగా.. రీతు తో పాటుగా శివ కందుకూరి, సూర్య వశిష్ట, సుబ్బరాజు, మౌనికా రెడ్డి, సోనియా సింగ్, చాగంటి సుధాకర్, తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఇక ఇప్పటికే రిలీజ్ అయిన ఫస్ట్ లుక్ ఎంతో ఆకట్టుకోగా తాజాగా ఈ సిరీస్‌కు సంబంధించిప ట్రైలర్ విడుదల చేశారు.ఇందులో రీతు వర్మ టీచర్ రోల్ లో డిఫరెంట్‌గా ఉండబోతున్నట్లు- తెలుస్తోంది. మొదట్లో కామెడీ నడిచి ఒక్కసారిగా వైలెన్స్ మొదలైంది.కానీ ఎక్కడ కూడా స్టోరీ లీక్ అవ్వకుండా ట్రైలర్ ను బాగా కట్ చేశారు. మొత్తానికి రొమాంటిక్ థ్రిల్లర్ నేపథ్యంలో సాగే ఈట్రైలర్ ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. కాగా ఈ చిత్రం జూన్ 6 నుంచి డిస్నీ హాట్ స్టార్ లో స్ట్రీమింగ్ కానుంది.

# ఎల్లమ్మ కోసం వేణు అష్టకష్టాలు



ఎలాంటి అంచనాలు లేకుండా వచ్చిన 'బలగం' సినిమా ఎంత పెద్ద విజయం సాధించిందో చెప్పక్కర్లేదు. చిన్న పెద్ద తేడా లేకుండా పలేటూరు నుంచి బస్సులు కట్టుకొని వచ్చి మరీ ఈ మూవీని చూశారు ప్రేక్షకులు. మొత్తానికి ఇప్పటివరకు కమెడియన్‌గా ఉన్న వేణు.. మొదటి సినిమాతోనే ఒక ప్రత్యేక స్థానం నమ్మకం సంపాదించుకున్నాడు. దీంతో వేణు దర్శకుడిగా బిజీ అవుతాడని, బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తాడని అంతా అనుకున్నారు. కానీ..ఆయన 'ఎల్లమ్మ' అనే సినిమాను చేయాలనే సంకల్పంతో గత ఏడాది కాలంగా అదే స్క్రిప్ట్‌తో హీరోల చుట్టూ తిరుగుతున్నట్లు- తెలుస్తోంది. ముందుగా ఈ కథను నానికి వినిపించాడని, ఆయన ఆసక్తి చూపించినప్పటికి ఫైనల్ వర్షన్ నచ్చక పోవడంతో సున్నితంగా తిరస్కరించారట. దాంతో ఈ కథ తో శర్వానంద్ వద్దకు వేణు వెళ్లారట. ఆయన సైతం తిరస్కరించారని తెలుస్తోంది. హనుమాన్ హీరో తేజ సజ్జా ఆసక్తి చూపించినా, ఇతర కమిట్‌మెంట్స్ వల్ల ఇప్పట్లో చేయలేను అన్నారట. దీంతో ఫైనల్‌గా నితిన్ వద్దకు చేరుకుంది. ఆయన పూర్తి కథ విన్న తర్వాత ఓకే అన్నారు, త్వరలోనే ఒప్పందాలు సైతం పూర్తి అవ్వబోతున్నాయట. ఇందులో భాగంగా తాజాగా వేణు ఈ మూవీకి సంబంధించిన అప్ డేట్ ఇచ్చారు.. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ 'ఎల్లమ్మ' అంటూ స్క్రిప్ట్ బుక్ పట్టుకుని పిక్ షేర్ చేశాడు వేణు. మొత్తానికి గట్టిగా ప్లాన్ చేశాడు. రెండో సినిమా కూడా భారీ విజయం సాధించేలా ఉంది. ప్రముఖ నిర్మాత దిల్ రాజ్ ఈ సినిమాను తన బ్యానర్‌లో నిర్మిస్తున్నారు.

## రజనీ చిత్రం ఎవరి దర్శకత్వంలో?

అగ్ర నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ ఇతర భాషల్లోనూ సినిమాలు చేస్తోంది. ఇటీవలే తమిళంలో అజిత్ కథానాయకుడిగా 'గుడ్ బ్యాడ్ అగ్లీ' చిత్రాన్ని రూపొందించి ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. తదుపరి అగ్ర కథానాయకుడు రజనీకాంత్‌తోనూ ఆ సంస్థ ఓ సినిమాని నిర్మించేందుకు సన్నాహాలు చేస్తోంది. ఆ సినిమాకి దర్శకుడు ఎవరన్నదే ఇంకా ఖరారు కాలేదు. ఇప్పటికే పలువురు దర్శకులు రజనీకి కథ వినిపించినట్టు తెలుస్తోంది. తాజాగా యువ దర్శకుడు వివేక్ ఆత్రేయ పేరు తెరపైకొచ్చింది. 'సరిపోదా శనివారం'తో విజయాన్ని అందుకున్నారాయన. మరి రజనీ చిత్రాన్ని తెరకెక్కించే అవకాశం ఎవరి సొంతమవుతుందో చూడాలి.



# పట్టాలకెక్కిన తేజా

# సజ్జా మిరాయ్ మూవీ






హనుమాన్ సినిమాతో హీరోగా తేజ సజ్జా మార్కెట్ ఎలా పెరిగిందో తెలిసిందే. దెబ్బకు మూడు వందల కోట్ల క్లబ్ లో జాయిన్ అయిపోయాడు. అయితే హనుమాన్ వచ్చి ఏడాది దాటిపోయింది. కానీ ఇంకో కొత్త మూవీని ప్రేక్షకుల ముందుకు తీసుకు రాలేకపోతున్నాడు. గత ఏడాది తేజ సజ్జా 'మిరాయ్' అనే ప్రాజెక్టుని ప్రకటించారు. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై టిజి విశ్వ ప్రసాద్ నిర్మిస్తున్న ఈ యాక్షన్-అడ్వెంచర్ లో, తేజ సజ్జా సూపర్ యోధ పాత్రలో కనిపించనున్నాడు.

ఇందులో భాగంగా తాజాగా ఈ మూవీ గురించి ఇంట్రస్టింగ్ అప్ డేట్ ఒకటి బయటకు వచ్చింది. నిర్మాత ముంబైలోని చారిత్రాత్మక గుహలలో సినిమా కొత్త షూటింగ్ షెడ్యూల్ ను ప్రారంభించాడు. తేజ సజ్జా తో పాటు-, కొంతమంది ప్రధాన పాత్రలు కూడా ఈ షెడ్యూల్ లో పాల్గొనబోతున్నారు. ఆగస్టులో విడుదల డేట్ అనుకోగా ఆ గడువుకు చేరుకోవడానికి సినిమాకు సంబంధించిన పనులు.. షెడ్యూల్ ప్రకారం స్పీడ్ గానే జరుగుతున్నాయి. ఇక రాకింగ్ స్టార్ మనోజ్ మంచు ప్రతినాయకుడిగా, రితికా నాయక్ కథానాయికగా నటించిన ఈ మూవీ ప్రపంచవ్యాప్తంగా 8 వేర్వేరు భాషలలో 2డి మరియు 3డి ఫార్మాట్లలో గ్రాండ్ గా విడుదల అవుతుంది.